# వార్షిక ప్రణాళిక - సాంఘిక శాస్త్రం

1. ఉపాధ్యాయుని పేరు : K.S.V. KRISHNA REDDY
2. తరగతి : 8వ తరగతి
3. సంవత్సరంలో కేటాయించబడిన మొత్తం పీరియడ్లు : 150

సోషల్ స్టడీస్ కోసం ఏర్పరచ బడిన ప్రత్యేక మైన వెబ్ సైట్ గురుదేవ.కాం.
మీరు కూడా ఏమైనా లెస్సన్ ప్లాన్స్, ఇయర్ ప్లాన్స్ , పవర్ పాయింట్స్,
ఇన్నోవేటివ్ వర్క్స్ తయారు చేస్తే మీ పేరు మీదే సైట్ లో పెడతాము.
మీరు తయారు చేసినవి kris689@gmail.com,
kunaatisuresh@gmail.com కు పంపగలరు.




**కె.ఎస్.వి.కృష్ణారెడ్డి,** జి.హెచ్.ఎం.
జిల్లా ప్రజా పరిషద్ ఉన్నత పాఠశాల
జగన్నాధగిరి,కాజులూరు మండలం,
తూర్పు గోదావరి జిల్లా.9492146689

# వార్షిక ప్రణాళిక - సాంఘిక శాస్త్రం

1. ఉపాధ్యాయుని పేరు : K.S.V. KRISHNA REDDY
2. తరగతి : 8వ తరగతి
3. సంవత్సరంలో కేటాయించబడిన మొత్తం పీరియడ్లు : 150

## సంవత్సర కాలంలో పిల్లలలో ఆశించే సామర్ధ్యాలు:

## విద్యా ప్రమాణాల వారీగా:

### విషయ అవగాహన:

- విద్యార్థులు పటాల చరిత్రకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు,
- పటాలలో రకాలమధ్య పోలికలు భేదాలు చెప్పగలుగుతారు.
- పటాల తయారీ ఆవశ్యకత, సంకేతాలు, ప్రాచీన గ్రీసు భూగోళ శాస్త్ర వేత్తల గురించి వివరిస్తారు.
- తాలమీ లేదా ఇద్రిసీ తయారు చేసిన పటాలకు బ్రిటీషు వారు తయారు చేసిన పటాలకు మధ్య గల తేడాలను వివరించ గలరు.
- సూర్యుడు ముఖ్యమైన శక్తి వనరు అని – ఉష్ణోగ్రతా మార్పులకు కారణాలు వివరిస్తారు.
- ప్రాంతాల వారీగా ఉష్ణోగ్రతలలో వచ్చే మార్పులను తెలియ చేస్తారు.
- ముంబై, ఢిల్లీ లు ఒకే సముద్ర మట్టం లో ఉన్నా ఉష్ణోగ్రతలలో తేడాలు ఎందుకు ఉంటున్నాయో తెలుపగలరు.
- కాలాలలోని తేడాలు, కాలాన్ని ప్రభావితం చేసే అంశాలు, భూమి మీద ఉష్ణోగ్రతా మేఖలలు గూర్చి చెప్పగలుగుతారు.
- ధ్రువ ప్రాంతం గూర్చి, టండ్రాలలో ప్రజల జీవనవిధానం గూర్చి పట్ల అవగాహన పొందుతారు.
- ,ధ్రువ ప్రాంతం లో వృక్షజాలం జంతు జాలాన్ని వర్గీకరిస్తారు.
- ఎస్కిమోలు బయటి ప్రపంచంతో వారి సంభందాలు గూర్చి వివరిస్తాడు.
- అడవులు రకాలు, వాటిపై గిరిజనుల అధికారం, అటవీ హక్కుల చట్టం ద్వారా ప్రభుత్వం అడవులకు జీవాన్నిచ్చిందనే విషయాన్ని వివరిస్తారు.
- భూమి నుండి లభించే ఖనిజాలు, గని కార్మికుల ఆరోగ్యం, గనుల త్రవ్వకానికి పర్యావరణానికీ మధ్య సంభందాన్ని చెప్పగలుగుతారు.
- వస్తు మార్పిడి విధానం గూర్చి, బంగారు వ్యాపారులే తొలి బ్యాంకర్లు అని వివరిస్తారు.
- బ్యాంకు అక్కౌంట్లు, డిపాజిట్లు, బ్యాంకు ఋణం, ఏ.టి.ఎం. వాడకం గూర్చి వివరిస్తారు.
- డబ్బు మార్పిడిని చెక్కులు ఏ విధంగా సులభతరం చేసాయో చెప్పగలరు.


http://gurudeva.weebly.com/

- బ్యాంకులు వడ్డీ వ్యాపారులనుండి సామాన్యులను, స్వయం శక్తి సంఘాలనూ ఎలా కాపాడుతున్నాయో చెప్పగలుగుతారు..
- సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి వలన ప్రాధమికరంగంలో ఉపాధి అవకాశాలు కోల్పోవుట, పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పెరుగుట, సేవారంగంలో ఉపాది అవకాశాలు పెరుగుతాయని ఉదాహరణలతో వివరిస్తారు.
- వరికోత యంత్రాల వినియోగం వల్ల ఎవరికీ ప్రయోజనం కలుగుతుందో, ఎవరు ఉపాధి కోల్పోతారో చెప్పగలరు.
- పౌరులందరూ సమానులనే భావన ను పెంపొందించు కుంటారు.
- ప్రజల ఆరోగ్యం కోసం రాజ్యాంగం ఏర్పరచిన అనేక సదుపాయాలను – ప్రజారోగ్య కేంద్రాల గూర్చి చర్చిస్తారు.
- మొఘలుల కాలంలో జమిందారీ విధానం ఉండేదని వివరిస్తారు.
- భారత జాతీయ కాంగ్రెస్ లోని వివిధ దశలు, బెంగాల్ విభజన, గాంధీ ఆగమనం, ఉద్యమ నాయకత్వం, సహాయ నిరాకరణ ఉద్యమం గూర్చి అధ్యయనం చేసి దశలను వర్గీకరిస్తారు.
- బ్రిటీషుపాలనలో హైదరాబాద్ నిజాం – తెలంగాణా సాయుధ పోరాటం – సైనిక చర్య మొదలగు విషయాలను చర్చిస్తారు.
- రాజ్యాంగ రూప కల్పన, రాజ్యాంగ పీఠిక, ఆదేశ సూత్రాలు, ప్రాధమికహక్కులు గూర్చి చెప్పగలుగుతారు.
- సివిల్, క్రిమినల్ కేసులు, న్యాయస్థానాలు గూర్చి వివరించి వర్గీకరించ గలుగుతారు.
- గ్రామీణ కుటుంబాల వారి కోసం ఏర్పరచిన పనిహక్కు, చౌక ధరల దుకాణాల గూర్చి వివరించ గలుగుతారు.
- మానవులందరికీ సమాన హక్కులు, ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల పిల్లలకు ఉచిత విద్య గూర్చి చర్చిస్తారు.
- భారత దేశంలో మతపరమైన ఉద్యమాలు, మత సంస్కరణ ఉద్యమాలు, లౌకిక వాదం గూర్చి వివరిస్తాడు.
- ఒకే మతానికి చెందిన వారంతా విభిన్న దృక్పధాలు కలిగి వుంటారని ఉదాహరణలతో వివరిస్తారు.
- దేశంలో వివిధ కళలలో ప్రసిద్ది చెందిన కళాకారులు గూర్చి ఉదాహరణలు ఇవ్వ గలుగుతాడు.
- సినిమాలు, ముద్రణాయంత్రం, క్రీడలు గూర్చి వివరిస్తారు.
- విపత్తులు ఎదుర్కోవడం గూర్చి సమాలోచనలు చేయగలరు.
- పౌర సరఫరా వ్యవస్థ ద్వారా దగ్గరలో ఉన్న రేషన్ షాపుకు వెళ్లి, అక్కడ లభించే వస్తువులు వాటి ధరలు సేకరించి వాటిని బయటి ధరలతో పోలుస్తారు.

## ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం

- ❖ వివిధ కాలాల్లో తయారుచేసిన పటాలపై వ్యాఖ్యానిస్తారు.
- ❖ వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలో తేడాలను గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు.
- ❖ భూభ్రమణాన్ని, పరిభ్రమణాన్ని చదివి వ్యాఖ్యానిస్తారు.
- ❖ ఎస్కిమోల జీవన విధానాన్ని చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానిస్తారు.
- ❖ అడవులు అంతరించిపోతే భూమి యొక్క మనుగడ ప్రశ్నార్థమవౌతుందని సొంత మాటలలో వ్యక్తీకరిస్తారు.
- ❖ ఓపెన్ కాస్ట్ గనుల త్రవ్వకం వలన కలిగే సమస్యలపై తన అభిప్రాయాన్ని చెబుతారు.
- ❖ స్వయం సహాయక బృందాలకున్న ఆర్థిక అవకాశాలపై వ్యాఖ్యానిస్తారు.
- ❖ కంపూటర్లు జీవితాన్ని ఎలా మార్చివేశాయో అర్థం చేసుకుని, వాటి పాత్ర పై వ్యాఖ్యానిస్తారు.
- ❖ ఆరోగ్య భీమా సదుపాయాలపై వ్యాఖ్యానిస్తారు.
- ❖ శాశ్వత శిస్తు నిర్ణయ పద్దతి పై వ్యాఖ్యానిస్తారు.
- ❖ స్వాతంత్ర్యం అనేక సంవత్సరాల ఉద్యమాల, పోరాటాల ఫలితమని అర్థం చేసుకుంటారు.
- ❖ సుభాష్ చంద్ర బోస్ మరణం పై వ్యాఖ్యానిస్తారు.
- ❖ ఎన్నికల విధానంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు.
- ❖ ఆదేశ సూత్రాలు, ప్రాధమిక హక్కులపై వ్యాఖ్యానిస్తారు.
- ❖ మన నిత్య జీవితంలో వార్తాపత్రికల పాత్ర పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు.
- ❖ చాలా దేశాలలో పరమత సహనం లేక మారణ హోమాలు జరిగాయని అర్థం చేసుకుని సొంత మాటలలో వ్యాఖ్యానిస్తారు.
- ❖ వ్యక్తిగత స్వేచ్ఛ అంటే ఇతరుల స్వేచ్ఛ కు భంగం కల్గించకూడదని అర్థంచేసుకుని వ్యాఖ్యానిస్తారు.
- ❖ పేజీ నెం. 18,19 లోని "సూర్యుని కిరణాలు, సౌర శక్తి" అనే ఉప శీర్షికను చదివి సొంతమాటలలో చెప్పగలరు.
- ❖ పేజీ నెం. 33 లోని " మారుతున్న కాలాలు" అనే ఉపశీర్షిక కింద గల పేరాను చదవి వివరించ గలడు.
- ❖ పేజీ నెం. 99 లోని " కొత్త నైపుణ్యాలు, కొత్త ఉద్యోగాలు: అనే ఉప శీర్షిక చదివి ముఖ్యమైన కారనామ్శాలను తెలుపగాలుగుతారు.
- ❖ పేజీ నెం 148లోని "తెలంగాణా పోరాటంలోని మహిళలు" అనే విషయాని చదివి వారి పాత్రను సొంత మాటలలో చెప్పగలుగుతారు.
- ❖ పేజీ నెం. 156 లోని "మన రాజ్యాంగం – పీఠిక" ను చదివి సోతమాటలలో వివరించ గలుగుతాడు.
- ❖ పేజీ నెం. 165 లోని మూడవ పేరా " ఈ ఎన్నికలు చీకటిలో ..... జరపటం సాధ్యం కాదు" అనే విషయం పై కారణాలు వ్రాయ గలుగుతారు.

## సమాచార నైపుణ్యాలు.

- అక్షాంశాలు, రేఖాంశాలు ఏ ఏ దేశాలగుండా వెళతాయో పట్టిక తయారు చేయగలరు.
- ప్రాచీన గ్రీకుల కాలం నాటి పటాలను నేటి పటాలతో పోల్చి, తేడాలను పట్టిక రూపంలో వివరిచగలరు.
- వివిధ ప్రాంతాల ఉష్ణోగ్రతల వివరాలను, అక్కడి వాతావరణాన్ని గురించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించ గలుగుతారు.
- అర్ధరాత్రి సూర్యుడు ఏ ఏ దేశాలలో ప్రకాశిస్తాడో సమాచారాలు సేకరిస్తాడు.
- టండ్రా ప్రాంతాన్ని అన్వేషించిన వారి జీవితాలకు సంభందించిన సమాచారాన్ని సేకరిస్తాడు.
- ఆంధ్ర ప్రదేశ్లోని అడవుల రకాలు, వాటిలోని గిరిజన జాతులు గురించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించ గలుగుతారు.
- సింగరేణి గనులు ఏ ఊర్లలో ఉంటాయో సమాచారాన్ని సేకరిస్తారు.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్ గురించిన సమాచారాన్ని సేకరిస్తారు.
- పేజీ నెం. 189 లోని భూ కమతాలు సమాచార పట్టికను పరిశీలించి 1956 నుండి 2006 వరకు వచ్చన మార్పులను వ్రాయగలరు.
- ఆరోగ్య శ్రీ కార్డులు గురించి సమాచారాన్ని సేకరిస్తారు.
- రైతాంగ ఉద్యమాల గూర్చి సమాచారం సేకరించి విశ్లేషించ గలుగుతారు.
- జాతీయోద్యమంలోని పాల్గొన్న నాయకుల సమాచారాన్ని సేకరిస్తారు.
- రెండవ ప్రపంచ యుద్ధం విశేషాలను సేకరించి విశ్లేషించ గలుగుతారు.
- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి జరిగిన ఎన్నికల వివరాలను సేకరించి విశ్లేషించ గలుగుతారు.
- ప్రస్తుత కేంద్ర మంత్రివర్గ వివరాలు సేకరిస్తారు.
- ఎఫ్.ఐ.ఆర్. (first information report) నమూనా సేకరిస్తారు.
- కూచిపూడి భారత నాట్య కళాకారుల గురించి వివరాలు సేకరిస్తారు.
- రామకృష్ణ పరమహంసజీవిత విశేషాలు సేకరిస్తారు.
- విద్యా హక్కు చట్టంలోని అంశాలను సేకరిస్తారు.
- పౌర సరఫరా వ్యవస్థ ద్వారా దగ్గరలో ఉన్న రేషన్ షాపుకు వెళ్లి, అక్కడ లభించే వస్తువులు వాటి ధరలు సేకరిస్తారు.
- తమ పరిసరాలలో ఉన్న వివిధ మతాల వారి మతాచారాలను సేకరించి పట్టిక రూపంలో వ్రాసి ప్రదర్శించగలరు.



http://gurudeva.weebly.com/

## సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన:

- ✓ పటాల వినియోగం వల్లజరిగిన పరిణామాలపై ప్రతిస్పందిస్తారు.
- ✓ ఆంధ్ర ప్రదేశ్లో ఏ ఏ కాలాలలో వాతావరణం ఎలా ఉందో ఊహిస్తారు.
- ✓ భూమి యొక్క అక్షం ఎందుకు వంగి ఉందో ప్రశ్నించి తెలుసుకుంటారు.
- ✓ బయటి ప్రపంచంలో వారితో ఎస్కిమోల సంభందాలు వారి వృద్ధి పతనాలకు ఎలాదారితీసాయో చెప్పగలరు.
- ✓ ప్రస్తుతం అడవుల విస్తీర్ణం చాలా తక్కువగా ఉండటానికి కారణాలను ప్రశ్నించి తెలుసుకుంటారు.
- ✓ అటవీ చట్టాలు అమలులో ఉన్నా అడవులు అంతరించిపోవడానికి కారణాలు చెప్పగలుగుతారు.
- ✓ భవిష్యత్తు లో ఖనిజాల ఉనికిని ప్రశ్నిస్తారు, వాటిని కాపాడుకోవడానికి సూచనలిస్తారు.
- ✓ నేటి తెలంగాణా అభివృద్ధిని నాటి కాలంతో పోల్చి ప్రతిస్పందిస్తారు.
- ✓ రాజ్యాంగం ఇప్పటివరకూ ఎన్ని సార్లు సవరణ జరిగిందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు.
- ✓ బెయిల్ విధానాన్ని ప్రశ్నించి తెలుసుకుంటారు.
- ✓ భూ పరిమితి చట్టం సక్రమం గా అమలుకు సూచనలిస్తారు .
- ✓ సామాజిక తనిఖీ కార్య క్రమం పై ప్రతిస్పందిస్తారు.
- ✓ ఎన్ని చట్టాలు చేసినా నేటి సమాజంలో ఇంకా అవినీతి వేళ్ళూనుకొని ఉండటంపై ప్రశ్నిస్తారు.
- ✓ నేటి సమాజంలో స్త్రీ ల రక్షణ పై ప్రశ్నిస్తారు.
- ✓ స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం తరపున జరిగే సహాయాన్ని సకారణంగా విశ్లేషించ గలుగుతారు.
- ✓ ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఎందుకు ఆశ్రయిస్తున్నారో తెలుపగలరు.
- ✓ భారత రాజ్యాంగ విలువలను అలవరుచుకోగలరు.
- ✓ భారతదేశంలో జరిగే మత పరమైన దాడులను ప్రశ్నిస్తారు.
- ✓ కొన్ని కళారూపాలు నేడు కనబడకపోవడం పై ప్రతిస్పందిస్తారు..
- ✓ నేటి క్రికెట్ బెట్టింగ్ పై ప్రశ్నిస్తారు.
- ✓ కొన్ని విపత్తులు మానవ స్వయం కృతాలని తెలిసి ప్రతిస్పందిస్తారు.



http://gurudeva.weebly.com/

## పట నైపుణ్యాలు

- ✓ ఆంధ్ర ప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణా, ఆవశేష ఆంధ్రప్రదేశ్ జిల్లాలను వేరు చేసి గుర్తించగలరు .
- ✓ పేజీ 14,15,16 లలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన మృతికలు, భోగోళిక అంశాలు, సగటు వర్షపాతం మొదలగు పటాలను చదవగలుగుతాడు. తేడాలను విశ్లేషించ గలుగుతారు.
- ✓ అట్లాసులో రెండు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రదేశాలలోని ప్రజల జీవన విధానాలను పోల్చగలరు.
- ✓ టండ్రా ప్రాంతంలో గల దేశాలను ప్రపంచపటంలో రంగులతో గుర్తించగలరు.
- ✓ పాఠ్య పుస్తకంలో హైదరాబాద్ రాష్ట్ర పటాన్ని పరిశీలించి నేటి ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర పటంతో పోలుస్తారు.
- ✓ భారత దేశ పటంలో గంజాం, అవద్, హైదరాబాద్, గోదావరి నదులను గుర్తించగలరు.
- ✓ పేజీ 10 లో భారత దేశ పటంలో జన సాంద్రత గల రాష్ట్రాలకు రంగులతో నింపుతారు.
- ✓ అక్షాంశాలకు, ఉష్ణోగ్రతకు గల సంభందాన్ని సూచించే పటాన్ని గుర్తిస్తారు.
- ✓ ప్రపంచ పటంలో ధ్రువ ప్రాంతాన్ని, ఆర్కిటిక్ వృత్తాన్ని గుర్తిస్తారు.
- ✓ విద్యార్థులు తమ తమ జిల్లాలలో అడవులు ఏ రకానికి చెందినవో గుర్తిస్తారు.
- ✓ ఆంధ్ర ప్రదేశ్ పటంలో ఖనిజాలు లభించే స్థానాలు గుర్తిస్తారు.
- ✓ సుప్రీం కోర్టు, హై కోర్టు ఉన్న స్థానాలను భారత దేశ పటంలో గుర్తిస్తారు.
- ✓ క్రికెట్ ఆడే దేశాలను ప్రపంచ పటం గుర్తిస్తారు.
- ✓ భారత దేశ పటంలో సునామీ తాకిడికి గురైన ప్రాంతాలను గుర్తిస్తాడు.

## ప్రశంస, సున్నితత్వం:

- ✓ ప్రాచీన కాలంలో పటాలు తయారు చేసిన తాలమీ, ఇద్రిసీ వంటి వారి గొప్పతనాన్ని ప్రశంసిస్తారు.
- ✓ పటాల్లో రంగుల వినియోగాన్ని ప్రశంసిస్తాడు.
- ✓ సూర్యుని యొక్క శక్తిని ప్రశంసిస్తారు.
- ✓ ఎస్కిమోలు జీవన విధానాన్ని తెలుపుతూ పోస్టర్ తయారు చేయగలుగుతాడు.
- ✓ గిరిజన జీవిత విధానం అడవులకు ఎంత అవసరమో తెలుసుకుని ప్రశంసిస్తారు.
- ✓ బ్యాంకులు అందించే సేవలను ప్రశంసిస్తారు.
- ✓ సర్ ఆర్థర్ కాటన్ గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలకు చేసిన సేవలను ప్రశంసిస్తారు.
- ✓ నాటి నాయకుల ఆలోచనా విధానాన్ని, నిస్వార్థ విధానాలను, ప్రజల త్యాగాలను ప్రశంసిస్తారు.
- ✓ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని ప్రశంసిస్తారు.
- ✓ స్వాతంత్ర్య ఉద్యమ నినాదాలను వ్రాస్తాడు.
- ✓ రాజ్యాంగ పీఠిక ను, రచనా విధానాన్ని ప్రశంసిస్తారు.
- ✓ రాజ్యాంగ పీఠిక ను, అందలి రాజ్యాంగ నిర్మాతల ఆశయాలనూ ప్రశంసిస్తారు.
- ✓ రాజ్యాంగ పీఠిక లోని విలువలను ఆచరించుటకు కొన్ని నినాదాలను తయారు చేస్తారు.
- ✓ నీటి వృధా ను అరికట్టుటకు, నీటి పొదుపు చాటుతూ పోస్టర్ తయారు చేస్తారు.
- ✓ భారత దేశంలో ఎన్నికల విధానాన్ని, ప్రజాస్వామ్య విధానాన్ని ప్రశంసిస్తారు.
- ✓ నేర విచారణలో పోలీసుల పాత్రను ప్రశంసిస్తారు.
- ✓ నగదు బదిలీ పథకంలో సున్నితత్వం గ్రహిస్తారు.
- ✓ సాంఘిక సంస్కరణలను, సంస్కర్తల కృషిని ప్రశంసిస్తారు.
- ✓ స్వాతంత్ర్యానికి పూర్వం ఆంధ్ర మహాసభ విద్యా వ్యాప్తికి చేసిన కృషిని ప్రసంసించగలరు.
- ✓ భారత దేశంలో పరమత సహనాన్ని , లౌకిక విధానాన్ని పొందుపరచిన రాజ్యాంగ కర్తల ముందు చూపును ప్రశంసిస్తారు.
- ✓ ఆధునిక కళలు, కళా రూపాలు, కళాకారుల కృషిని ప్రశంసిస్తాడు.
- ✓ బుర్రకథకుడు నాజర్ ను ప్రశంసిస్తారు.
- ✓ భారతీయ కళా రూపాలతో పోస్టర్ తయారుచేస్తాడు.
- ✓ ప్రతిభావంతులైన భారతీయ కళాకారులను గౌరవించగలరు.
- ✓ నేటి ఆధునిక కాలంలో పత్రికలూ పోషించాల్సిన పాత్ర గూర్చి పత్రికా సంపాధకునికు లేఖ వ్రాయగలరు.
- ✓ తీవ్ర కరువు ప్రాంతాలలోని ప్రజల జీవితంలోని సున్నితత్వాన్ని గ్రహించి సహాయం చేస్తాడు.
- ✓ గ్రామీణ క్రీడలను ప్రస్తుతిస్తాడు.


http://gurudeva.weebly.com/

| క్ర. సం. | విషయం | నెల పీరియడ్లు | భోధనా సామాగ్రీ | నిర్వహించాల్సిన కార్యక్రమాలు. |
|---|---|---|---|---|
| 1 | పటాల అధ్యయనం- విశ్లేషణ | జూన్ జూలై 7 | 1. అట్లాసు,<br>2. భౌగోళిక, త్రిమితీయ పటాలు,<br>3. భారత దేశ పటం.<br>4. పటాల్లో ఉపయోగించే సంకేతాలను తెలుపు పటము.<br>5. బ్రిటీషు పాలనలో భారత దేశ పటం.<br>6. ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక ఉన్నతి, సగటు వర్షపాతం, మృత్తికల గూర్చి తెలుపు పటాలు. | 1. జన సాంద్రత ఆధారంగా భారత దేశంలో రాష్ట్రాలకు రంగులు నింపుట.<br>2. పటాల్లో వాడే సంకేతాలను చిత్రించుట.<br>3. 14,15,16 పేజీలలో పటాలను చూసి మన జిల్లాకు చెందిన వివిధ రకాల సమాచారాన్ని గుర్తించి పట్టిక రూపం లో వ్రాయడం.<br>4. ప్రాచీన కాలంలో పటాలకూ ఆధునిక పటాలకూ వినియోగం లో వచ్చే మార్పులను, పోలికలనూ పట్టిక రూపం లో వ్రాయడం. |
| 2 | సూర్యుడు – శక్తి వనరు. | జూలై 10 | 1. హరిత గృహాల చిత్ర పటం<br>2. సూర్య పటాన్ని చూపు పటం<br>3. గ్లోబు<br>4. ఉష్ణ మాపకము.<br>5. ప్రపంచ పటం | 1. సౌర విద్యుత్, థర్మల్ విద్యుత్ లలో ఏది మంచిది? అనే అంశం పై సెమినార్.<br>2. ఒక ప్రదేశం యొక్క గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలను చూపు గ్రాఫ్ ను వ్యాఖ్యానింప చేయుట.<br>3. విద్యార్థుల నెల రోజుల కనిష్ట గరిష్ట ఉష్ణోగ్రతలను నమోదుచేయించి సరాసరి చేయించుట. |
| 3 | బ్రిటీష్, నిజాంల పాలనలో భూస్వాములు, కౌలుదార్లు. | జూలై 6 | 1. మొఘలు చక్రవర్తుల, జమీందారుల, బ్రిటీష్ గవర్నర్ జనరల్ ల చిత్రాలు.<br>2. సర్ ఆర్థర్ కాటన్ చిత్ర పటం. | 1. జీవనోపాధికి విదేశాలకు వెళ్ళిన కుటుంబాల గురించి తెలుసుకొనుట.<br>2. పెద్ద వాళ్ళతో బ్రిటీషు కాలంలో పరిస్తితుల గురించి ఇంటర్వ్యూ.<br>3. మన ప్రాంతం లో కరువు వివరాల పై నివేదిక తయారీ. |
| 4 | భూ చలనాలు – ఋతువులు | ఆగస్ట్ 4 | 1. గ్లోబు<br>2. ప్రపంచ పటం<br>3. ఋతువులను చూపు పటం<br>4. భూ చలనాలను చూపు పటం. | 1. 1.గ్లోబు, టార్చ్ లైట్ తో సూర్య గమన్నాని చూపడం, రాత్రి పగలు ఏర్పడుట చూపడం.<br>2. కాలాలు, రుతువులుల లక్షణాలను సేకరించమనడం.<br>3. ఉత్తరార్ధ గోళం, దక్షిణార్ధ గోళం లోని దేశాలను గుర్తిప చేయడం, పట్టిక తయారు చేయడం.<br>4. మన జీవితం లో రుతువుల ప్రభావం గూర్చి చర్చ. |
| 5 | ధ్రువ ప్రాంతాలు | ఆగస్ట్ 5 | 1. గ్లోబు<br>2. ప్రపంచ పటం<br>3. టండ్రా ప్రాంతం, ఎస్కిమోల జీవన చిత్రాలు.<br>4. టండ్రా లలో వృక్ష, జంతు జాల చిత్రాలు.<br>5. ఇగ్లూ, కయాక్ చిత్రాలు. | 1. 1.టండ్రా ప్రజల ఆహారం, ప్రయాణాలు, దుస్తులు,ఆవాసం గూర్చి పట్టిక తయారు చేయడం.<br>2. 2. టండ్రా ప్రజల జీవన విధానం గూర్చి గోడపత్రికకు వివరాలు, చిత్రాలూ చేర్చడం.<br>3. 3. బయటి వారితో సంబంధాల వల్ల టండ్రా ప్రజల జీవన విదానంలో వచ్చిన మార్పు పై చర్చ. |
| 6 | జాతీయోద్యమం : తొలి దశ 1885-1919 | ఆగస్ట్ 5 | 1. జాతీయ నాయకుల చిత్ర పటాలు.<br>2. భారత రాజకీయ పటము (బ్రిటీషు కాలంలోది)<br>3. ప్రపంచ పటము.<br>4. ప్రముఖ నాయకుల జీవిత చరిత్రలు. | 1. మితవాద, అతివాద నాయకుల మధ్య సంవాదం నాటకీకరణ చేయుట.<br>2. స్వదేశీ వస్తువుల వాడకానికి స్వదేశీ వస్తువులను పేర్కొంటూ పోస్టర్ తయారీ.<br>3. జాతీయ నాయకుల చిత్రాలతో ఆల్బం తయారీ. |

| క్ర. సం. | విషయం | నెల పీరియడ్లు | భోధనా సామాగ్రీ | నిర్వహించాల్సిన కార్యక్రమాలు. |
|---|---|---|---|---|
| 7 | జాతీయోద్యమం : మలి దశ 1919-1947 | ఆగస్ట్ 6 | 1. మహాత్మా గాంధీ, జలియన్ వాలా భాఘ్ చిత్ర పటాలు.<br>2. స్వాతంత్ర్య ఉద్యమ చిత్రాలు.<br>3. సుభాష్ చంద్రబోస్ చిత్ర పటము.<br>4. ఇతర జాతీయ నాయకుల చిత్ర పటాలు.<br>5. జాతీయోద్యమంలో వివిధ గట్టాల చిత్రాల ప్రదర్శన.<br>6. బ్రిటీషు గవర్నర్ జనరల్ ల చిత్రాలు. | 1. చీరాల – పేరాల , అటవీ ఉద్యమాల పై నాటిక ప్రదర్శన.<br>2. సుభాష్ చంద్ర బోస్ అంశం పై వ్యాస రచన నిర్వహణ.<br>3. భారత స్వాతంత్ర్య ఉద్యమ నిర్మాణం పై క్విజ్ నిర్వహణ.<br>4. జాతీయ ఉద్యమం లో గాంధీ పాత్ర పై పట్టిక తయారీ.<br>5. భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్ర పై టైం లైన్ చార్టు తయారీ.<br>6. స్వదేశీ ఉద్యమం పై నినాదాల రూపకల్పన.<br>7. దేశ విభజన పటం తయారీ. బంగ్లాదేశ్, పాకిస్తాన్, భారత దేశాల గుర్తింపు.<br>8. తీవ్రవాదం అణచివేత పై చర్చ. |
| 8 | అడవులు – వినియోగం, సంరక్షణ | సెప్టెంబర్ 8 | 1. వివిధ రకాల అడవుల చిత్రాలు,<br>2. ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక పటం<br>3. వివిధ అడవి జీవుల చిత్రాలు.<br>4. అట్లాస్ | 1. పేజీ నెం.59 పై చర్చ.<br>2. కొరింగ అభయారణ్యానికి నికి ఫీల్డ్ ట్రిప్.<br>3. అడవుల సంరక్షణ పై వ్యాస రచన.<br>4. కనుమరుగవుతున్న వృక్ష, జంతు జాలం పై సెమినార్. |
| 9 | ఖనిజాలు, గనుల త్రవ్వకం | సెప్టెంబర్ 8 | 1. ఖనిజాల నమూనాలు<br>2. పునరుద్ధరింపబడే, అంతరించి పోయే ఇంధన వనరుల చార్టు.<br>3. ఖనిజ విస్తరణను చూపే ఆంధ్ర ప్రదేశ్ పటము.<br>4. వివిధ ఖనిజ క్షేత్రాల చిత్రాలు.<br>5. గనులలో ఉపయోగించే భద్రతా పరికరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించు పటము. | 1. 1.భూ గర్భ గని సందర్శన ను చూపే ఫ్లో చార్టు తయారీ.<br>2. 2. దగ్గర లోనే గని ప్రాంతానికి ఫీల్డ్ ట్రిప్.<br>3. 3. పేజీ 65 లో ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాల పటం చూసి పట్టిక నింపడం.<br>4. 4. వివిధ ఖనిజ వినియోగాల పట్టిక తయారు చేయడం.<br>5. 5. ఖనిజ విధానం పై ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను చర్చించడం.<br>6. 6. సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో తలెత్తిన సమస్యలపై సెమినార్ నిర్వహణ. |
| 10 | హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర ఉద్యమం. | సెప్టెంబర్ 4 | 1. హైదరాబాద్ విముక్తి కోసం పోరాడిన ప్రముఖుల చిత్ర పటాలు.<br>2. నాటి హైదరాబాద్ నిజాం అధికారం గల పటం.<br>3. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రం.<br>4. నిజాం ప్రభువుల చిత్రాలు.<br>5. సాయుధ పోరాట చిత్రాలు. | 1. నిజామ్ పాలననుండి విముక్తి పొందే అంశాన్ని నాటకీకరణ చేయడం.<br>2. వందేమాతర గీతం పూర్తిగా నేర్చుకోవడం, గీత చరిత్ర తెలుసుకొనుట.<br>3. స్వామీ రామానంద తీర్థ జీవిత అంశాలను శేఖరించడం.<br>4. గ్రంధాలయాలను దర్శించడం.<br>5. సర్దార్ వల్లభాయ్ పటేల్ బయోగ్రఫీ రూపకల్పన.<br>6. మాతృ భాషలో విద్యా బోధనా పై సెమినార్. |

| | | | | |
|---|---|---|---|---|
| 11 | ద్రవ్యం, బ్యాంకింగ్ | అక్టోబర్ 8 | 1. బ్రిటీష్ కాలం నాటి నాణెములు, కరెన్సీ,<br>2. వివిధ దేశాల నాణెములు .<br>3. రిజర్వు బాంకు చిత్రం, చిహ్నం.<br>4. నమూనా చెక్.<br>5. బాంకు పాసు పుస్తకము.<br>6. బాంకు వ్యవస్థ పనితీరును చూపే చార్టు.<br>7. డిపాజిట్లలో రకాలను చూపే చార్టు.<br>8. అప్పులలో రకాలను తెలిపే చార్టు. | 1. వాణిజ్య బ్యాంకు , ఎ.టి.ఎం.ల సందర్శన.<br>2. నమూనా బ్యాంకు , సంచాయిక నిర్వహణ.<br>3. స్వయం సహాయక బృందాలతో సమావేశం.<br>4. వాణిజ్య బ్యాంకు సందర్శన తర్వాత పట్టిక పూరించుట.<br>5. అంతర్జాలం లో రిజర్వు బాంకు సైట్ www.rbi.org.in ను సందర్శించుట. |
| 12 | జీవనోపాదులు – సాంకేతిక పరిజ్ఞానం | అక్టోబర్ 5 | 1. విభిన్న జీవనోపాధులను చూపు చిత్రాలు.<br>2. సాంకేతిక అభివృద్ధిని చూపు యంత్ర పరికరముల చిత్రములు.<br>3. ప్రపంచ పటము.<br>4. వరికోత యంత్రం చిత్రం. | 1. మూడు రంగాలలో కొత్త, పాత సాంకేతిక విజ్ఞానాన్ని పట్టికలో పేర్కొనడం.<br>2. పోలాల్లో యంత్ర పరికరాలు ఉపయోగించే వారి సమాచారం ఆధారంగా గోడ పత్రిక తయారీ. |
| 13 | భారత రాజ్యాంగం | అక్టోబర్ 6 | 1. భారత రాజ్యాంగ ప్రతి.<br>2. రాజ్యాంగ నిర్మాతల చిత్రాలు.<br>3. రాజ్యాంగ పీఠిక చార్టు.<br>4. భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాల చార్టు. | 1. భారత , అమెరికా రాజ్యాంగాలను పోలుస్తూ నివేదిక తయారీ.<br>2. రాజ్యాంగ నిర్మాతల చిత్రాలతో ఆల్బం తయారీ.<br>3. రాజ్యాంగ రచనా కాలానికి టైం లైన్ చార్టు తయారీ. |
| 14 | ప్రజారోగ్యం – ప్రభుత్వం | నవంబర్ 6 | 1. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం చిత్రాలు,.<br>2. పిల్లల టీకా కార్డు నమూనా.<br>3. 104,108 కు సంబందించిన చిత్రాలు.<br>4. ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే సేవల చార్టు. | 1. ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సందర్శన.<br>2. గ్రామంలో పిల్లల వైద్య సదుపాయాలగురించి సర్వే .<br>3. ఆరోగ్య శ్రీ పథకం పై సెమినార్.<br>4. దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల జాబితా తయారీ.<br>5. పౌష్టికాహార చార్టు తయారీ. |
| 15 | పార్లమెంట్– కేంద్ర ప్రభుత్వం. | నవంబర్ 5 | 1. భారత దేశ పటము.<br>2. పార్లమెంట్ చిత్రము.<br>3. రాష్ట్రాల వారీగా లోక్ సభ నియోజక వర్గాలను తెలుపు చార్టు, పటము.<br>4. కేంద్ర, రాష్ట్ర , ఉమ్మడి జాబితాలు.<br>5. కేంద్ర మంత్రి వర్గ జాబితా.<br>6. ప్రధాన మంత్రుల జాబితా. | 1. మాక్ పార్లమెంట్, మాక్ ఎలక్షన్ నిర్వహించుట.<br>2. మూడు జాబితాలపై చర్చ.<br>3. వివిధ రాజ్యంగ బద్ద పదవులు నిర్వహించిన తొలి నాయకుల చిత్రాలతో ఆల్బం తయారీ.<br>4. ప్రస్తుతం పదవులలో ఉన్న మన రాష్ట్ర నాయకుల జాబితా తయారీ.<br>5. చట్ట సభలలో మహిళా సాధికారత పెంపు పై సెమినార్ నిర్వహణ.<br>6. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు దినపత్రికల ద్వారా జరిగిన సంఘటల జాబితా తయారీ.<br>7. పార్లమెంట్ చిత్రాన్ని చిత్రించుట. |

| క్ర. సం. | విషయం | నెల పీరియడ్లు | భోధనా సామాగ్రీ | నిర్వహించాల్సిన కార్యక్రమాలు. |
|---|---|---|---|---|
| 16 | చట్టం, న్యాయం – ఒక సన్నివేశ అధ్యయనం. | నవంబర్ 5 | ఎఫ్. ఐ.ఆర్. నమూనా.<br>స్థాయివారీగా కోర్టుల వివరాలు. | 1. పోలీసు స్టేషన్ సందర్శన.<br>2. న్యాయ స్థాన సందర్శన<br>3. న్యాయ స్థానం లో జరిగే విచారణ నాటకీకరణ. |
| 17 | జమిందారీ వ్యవస్థ రద్దు. | నవంబర్ 6 | వినోభాభావే చిత్రం.<br>పన్నులను వివరించు పటం. | 1. భూ సంస్కరణల గూర్చి పెద్దల అనుభవాలతో నివేదిక తయారీ, చర్చ. |
| 18 | పేదరికం – అవగాహన | డిసెంబర్ 8 | గ్రామీణ ప్రజల దుస్థితి చూపే చిత్రాలు. | 1. మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పధకం అమలు తీరు పై చర్చ.<br>2. చౌక ధరల దుకాణాల సందర్శన. |
| 19 | హక్కులు – అభివృద్ధి | డిసెంబర్ 4 | మానవ హక్కుల చార్టు.<br>సమాచార హక్కు చట్టంలో అంశాలతో చార్టు.<br>ఉచిత నిర్బంద విద్యా హక్కు చట్టం చార్టు తయారీ. | 1. పాఠశాల మధ్యాహ్న బోజన పథకం అమలు పై చర్చ.<br>2. సమాచార హక్కు చట్టం పై నిపుణులతో సెమినార్ నిర్వహణ. |
| 20 | సాంఘిక మత సంస్కరణ ఉద్యమాలు. | డిసెంబర్/ జనవరి 8 | సాంఘిక మత సంస్కరణ ఉద్యమ కారుల చిత్రాలు, | 1. సంస్కర్తల కృషి, బయోగ్రఫీల రూపకల్పన.<br>2. సమానత కోసం నాయకులు సూచించిన చర్యల జాబితా తయారీ. |
| 21 | లౌకిక తత్వం – అవగాహన | జనవరి 4 | భారత రాజ్యాంగ పీఠిక<br>ప్రాధమిక హక్కులు చూపు పటము. | 1. మన ప్రాంతంలో మతాచారాల జాబితా తయారీ.<br>2. ఒకే మతంలో కొన్ని భిన్న దృక్పధాల ఉదాహరణల సేకరణ.<br>3. మత సహనం, లౌకిక వాదం పై చర్చ. |
| 22 | ఆధునిక కాలంలో కళలు – కళాకారులు. | జనవరి/ ఫిబ్రవరి 6 | వివిధ కళారూపాల, ప్రసిద్ది చెందిన కళాకారుల చిత్రాలు.<br>ప్రాంతాలవారీగా కళారూపాల పట్టిక. | 1. వివిధ సంగీత వాయిద్య పరికరాల చిత్రాల సేకరణ.<br>2. వివిధ కళారూపాల, కళా కారుల చిత్రా లతో ఆల్బం తయారీ.<br>3. జానపద కళల క్షీణత పై సెమినార్. |
| 23 | సినిమా – ముద్రణా మాధ్యమాలు. | ఫిబ్రవరి 6 | సినిమా, నాటిక, పత్రికా రంగానికి చెందిన చిత్రాలు. | 1. వినోద సాధనాల జాబితా తయారీ.<br>2. టి.వి. చానల్లపై జట్టు కృత్యం. |
| 24 | క్రీడలు: జాతీయత, వాణిజ్యం | ఫిబ్రవరి 6 | వివిధ క్రీడా పరికరాల చిత్రాలు.<br>స్థానిక ఆటల పట్టిక. | 1. అట్లాసు లో క్రికెట్ అదే దేశాల గుర్తింపు.<br>2. గ్రామీణ ఆటల జాబితా తయారీ. |
| 25 | విపత్తుల నిర్వహణ | మార్చి 5 | 1. విపత్తుల చిత్రాలు<br>2. విపత్తుల రకాల చార్టు. | 1. సునామీ పై చిత్రాలు, సమాచార సేకరణ.<br>2. నీటి వాడకం పట్టిక తయారీ. |
| | పునశ్చరణ | ఫిబ్రవరి/ ఏప్రిల్ | | |

**వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల ప్రతిస్పందన. ( నెలకొక సారి వ్రాయాలి)**



## ప్రధానోపాధ్యాయుని సలహాలు,సూచనలు (నెలకొకసారి వ్రాయాలి)

